


# మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




గురువారం 9 జూలై 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

## ఎలినినో ఎఫెక్ట్ దృష్ట్యా పంటల మార్పిడి తప్పనిసరి





**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రైతులకు నానో యూరియా, వెదర్ అప్‌డేట్స్‌పై అవగాహన కల్పించాలి**

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో రైతులు సంప్రదాయ వరి సాగుకే పరిమితం కాకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల వైవిధ్యం వైపు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ, ఉద్యానవన, నాబార్డ్, బ్యాంకింగ్, పరిశ్రమలు, డీఆర్డీఓ మరియు సహకార శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో అమల వుతున్న పథకాలు, రైతులకు అందుతున్న సేవలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది ఎలినినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, రైతులు వరికి బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేసేలా ప్రోత్సహి ంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం మండలాల వారీగా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. విత్తనాలు, ఎరువులను ముందస్తుగానే అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా యూరియా వాడకాన్ని తగ్గించి, 'నానో యూరియా' వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ఎరువుల కంపెనీలకు సూచించారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను జోడించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాతావరణ సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు చేరవేసేలా ప్లానింగ్ చేయాలన్నారు. అలాగే, పొలాల్లో మిగిలిపోయే వ్యవసాయ వ్యర్థాల ద్వారా బై-ప్రొడక్ట్స్ తయారు చేసి అదనపు ఆదాయం పొందే మార్గాలను రైతులకు వివరించాలన్నారు.



**-సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు డీఆర్డీఓ ఆధ్వర్యంలో ఫామ్ పాండ్స్, పర్కోలేషన్ ట్యాంక్స్, మినీ ట్యాంక్స్, ఓపెన్ వెల్స్ నిర్మాణానికి రైతులను ప్రోత్సహించాలన్నారు. కూరగాయల సాగు చేసే వారికి పందిళ్ల ఏర్పాటుకు సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, ఫార్మర్ రిజిస్ట్రీ, రైతు బీమా వంటి పథకాల్లో ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో మట్టి నమూనాల సేకరణ వేగవంతం చేసి, భూసార కార్డుల ప్రాముఖ్యతను రైతులకు వివరించాలన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించేలా వ్యవసాయ అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి, సూర్యాపేట జిల్లాను ఆదర్శంగా నిలపాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా ఆర్టికల్చర్ అధికారి నాగయ్య, పెర్టిలైజర్స్ వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## రాచకొండ శ్రీనివాసును అభినందించిన ఏఐసిసి నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి



భానుపురి /సూర్యాపేట టౌన్



ఇటీవల సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ గా నియామకమైన సూర్యాపేటకు చెందిన పబ్లిక్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ బుధవారం వైట్ హౌస్ లో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్యులంతా ఐక్యంగా ఉండి మీ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఆర్యవైశ్యుల్లో ఉన్న పేదలకు మీ వంతు సేవలందించాలన్నారు. వీరి వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మాడుగుల ప్రవీణ్ కుమార్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ, గౌరవ సలహాదారులు ఉప్పల సత్యనారాయణ, మహంకాళి సోమయ్య తదితరులు ఉన్నారు.

## భూభారతి చట్టం-2025 ద్వారా భూహక్కులు





**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్2,960 ఎకరాలకు సంబంధించి ఫైల్స్ సిద్ధం చేయండి**

**-నూతనకల్, మద్దిరాల మండలాల సిబ్బందిక**

**కలెక్టర్ ఆదేశం**

భానుపురి /సూర్యాపేట/నూతన్ కల్

ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న రైతులకు భూహక్కులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నూతనకల్ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, సర్వే సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. భూభారతి చట్టం-2025 ద్వారా అర్హులైన రైతులకు పట్టాలు మంజూరు చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతనకల్ మండలం లోని 9 గ్రామాలు, మద్దిరాల మండలంలోని 5 గ్రామాలు కలిపి మొత్తం 15 గ్రామాల్లో మొత్తం 2,960 ఎకరాలకు సంబంధించి సుమారు 1,780 మంది రైతులు లబ్ధి పొందాల్సి ఉందని తెలిపారు. రీ-సర్వే ప్రక్రియ కొనసాగుతున్నందున.. గ్రామాల్లో బౌండరీ సర్వే, ప్రభుత్వ భూముల సర్వే, పట్టా భూముల విస్తీర్ణం వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. వీటికి సంబంధించిన డాక్యుమెంట్లను సిద్ధం చేసి, తదుపరి చర్యల కోసం నివేదికలు పంపాలని ఆదేశించారు. సర్వేపై రోజువారీ రిపోర్టులు అందించాలని స్పష్టం చేశారు.బయో బ్యాగుల యూనిట్ పరిశీలన అంతకుముందు కలెక్టర్ సూర్యాపేటలోని 'శ్రీ వెంకటేశ్వర బయో బ్యాగుల తయారీ కేంద్రాన్ని' సందర్శించారు. బయో ప్రొడక్టుల తయారీ విధానం, అందుకు అయ్యే ఖర్చు, మార్కెటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ హితమైన ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ-2026లో భాగంగా ఓటర్ల జాబితా రూపకల్పనపై కలెక్టర్ ఆరా తీశారు. మొత్తం 29,261 మంది ఓటర్లకు గాను, ఇప్పటివరకు 8,116 మంది ఓటర్ల వివరాలను ఈసిఐ మొబైల్ అప్లికేషన్ ద్వారా డిజిటలైజ్ చేసినట్లు వెల్లడించారు. మిగిలిన ఎన్యూమరేషన్ ఫారాలను కూడా త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమం లో ఆర్డిఓ వేణు మాధవరావు, తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌ల హక్కుల సాధనకు ఐక్య పోరాటం

**-రాష్ట్ర ఫోరం పిలుపు సూర్కంటి శ్రీధర్ రెడ్డి మందోళ్ల గూడెం ఉపసర్పంచ్ ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు**

భానుపురి/యాదాద్రి భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలోని హోటల్ సంకల్పలో ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జూన్ 25న నిర్వహించిన "హలో ఉపసర్పంచ్ -- చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపసర్పంచ్‌లకు రాష్ట్ర అధ్యక్షులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ఉపసర్పంచ్‌ల హక్కులు, అధికారాల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగించాలని, రాష్ట్రంలోని ప్రతి ఉపసర్పంచ్‌కు ఉపసర్పంచ్‌ల ఫోరం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మజ్జిగ నరేష్, గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కటికం స్వప్న, దుస్సా కుమార్, జంపన్న, మట్ట శ్రీను, చిన్నం బాల్‌రాజు, జిల్లా నాయకులు దండ నరేష్, మహేష్, రాజు, ప్రవీణ్, అనిల్, స్వామి, హరీష్, ప్రదీప్, విజయ్, భాస్కర్ నాయక్, వీరన్నతో పాటు మండల ఫోరం అధ్యక్షులు గొడటి సత్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దాత కుటుంబానికి ఆర్థిక ఆలంబన



భానుపురి /సూర్యాపేట టౌన్

ఇటీవల పట్టణానికి చెందిన చింతామధు తన కుటుంబ పోషణ నిమిత్తం హైదరాబాదులో కూలీగా పనిచేయుచున్న పరిస్థితులలో ఒక కారు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ గురికాగా అతని కుటుంబ సభ్యులు అనుమతితో కామినేని వైద్యశాలకు తన అవయవాలు దానం చేసి మృతి చెందాడు. కాగా అతని ముగ్గురు పిల్లలు అనాధలుగా మిగిలి చదువు భారం కాగా, విషయం తెలుసుకున్న సూర్యాపేట స్పందన శరీర, అవయవ దాన సంస్థ చిన్నారుల విద్యకు బాసటగా నిలిచారు. ఈరోజు మృతుడు చింతామధు కూతురు చింతా ఝాన్సీ స్థానిక నవోదయ పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న విషయం తెలుసుకొని ఆమె వార్షిక ఫీజు నిమిత్తం స్పందన అవయవదాన సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గుండా రమేష్, మిట్ట కోళ్ల కోటయ్య, కోశాధికారి హెచ్చిచ్చి రెడ్డి లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారం లింగారెడ్డి సమక్షంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ వితరణ పట్ల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు, సంస్థ గౌరవ అధ్యక్షులు గుండా రమేష్, అభినందించగా చింతామధు కుటుంబ సభ్యులు జ్యోతి తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు.. పీహెచ్‌సీ రిపేర్లకు రూ.14.30 లక్షలు






-నూతనకల్ పీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
రిజిస్టర్లు, మెడిసిన్ స్టాక్ పరిశీలన

భానుపురి /నూతనకల్

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు నూతన్ కల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నూతనంగా నిర్మిస్తున్న సబ్ సెంటర్ భవనాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో అందుతున్న వైద్య సేవలు, రికార్డుల నిర్వహణపై సిబ్బందిని ఆరా తీశారు ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్‌తో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్ని ఏఎన్సీ కేసులు నమోదయ్యాయి? పీహెచ్‌సీలో ఎన్ని డెలివరీలు చేశారు? అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ఫీవర్ సర్వే జరుగుతుందా? ఎన్ని జ్వర కేసులు నమోదయ్యాయి? అని ఆరా తీశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని జనరల్ వార్డు, లేబర్ రూమ్, ఫార్మసీ, మెడికల్ ఆఫీసర్ రూమ్, మీటింగ్ హాల్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి శుభ్రతపై పలు సూచనలు చేశారు. మెడిసిన్ స్టాక్ రికార్డ్, ఏఎన్సీ రిజిస్టర్, బర్త్ ప్లాన్ రిజిస్టర్లను స్వయంగా తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ అప్‌డేట్‌గా ఉండాలని ఆదేశించారు. మరమ్మతుల కోసం నిధుల మంజూరు పీహెచ్‌సీ భవనం పరిస్థితిని గమనించిన కలెక్టర్ రిపేర్ల కోసం తక్షణమే రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటికి అదనంగా పీహెచ్‌సీ వద్ద ఉన్న రూ.4.30 లక్షల నిధులను కూడా భవన మరమ్మతులకే వినియోగించు కోవాలని సూచించారు. వెంటనే జేఏఎస్ మీటింగ్ నిర్వహించి, పనులు ప్రారంభించాలని మెడికల్ ఆఫీసర్, పంచాయతీ రాజ్ ఏఈని ఆదేశించారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. కార్యక్రమం లో ఆర్డిఓ వేణు మాధవరావు, మెడికల్ ఆఫీసర్ ఆశ్రత రెడ్డి, సిహెచ్ఓ చరణ్, నూతనకల్, తాసిల్దార్ శ్రీనివాసరావు మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పాలనకు పాలాభిషేకం





భానుపురి /సూర్యాపేట టౌన్

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం వాణిజ్య భవన్ సెంటర్ లో ఎవరు పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,లకు పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి మంచి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులను తీర్చుకుంటూనే ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులను వేగంగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలిపారు. దాదాపు 68 లక్షల మంది రైతులకు రూ.7,500 కోట్లకు పైగా ఇప్పటికే జమ చేశారని, మిగిలిన నిధులను కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఇంత భారీ మొత్తాన్ని తక్కువ సమయంలో రైతుల ఖాతాల్లో జమ చేయడం దేశ చరిత్రలోనే అరుదైన ఘట్టమని పేర్కొన్నారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పండిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు మేలు చేసిందని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.చివరగా, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలంతా మద్దతు ఇవ్వాలని పిలుపునిస్తూ, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున పాలాభిషేక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి (వైయస్సార్) ది 77వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చకీలం రాజేశ్వరరావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్స్ కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కోడి నాగరాజు, సైదులు, కొనతం రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాధి, అబ్దుల్ రహీం, పోలగాని బాలు గౌడ్, బండారు వెంకన్న, పాలగాని కృష్ణ, గుణగంటి సతీష్, కోడి శివ, పట్టణ మాజీ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, నరేందర్ నాయుడు, చెంచాల నిఖిల్ నాయుడు, డిఆర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి

భానుపురి/సూర్యాపేట టౌన్



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్.ఎస్. సాజిద్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలనులి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్, 18వ వార్డు కౌన్సిలర్ డా. వూర రామ్మూర్తి యాదవ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు శనగాని రాంబాబు గౌడ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. వూర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ పేదల కోసమే జీవించారని, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, 108 సేవలు వంటి పథకాల ద్వారా కోట్లాది మంది పేదల జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. "నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే గొప్ప సంకల్పంతో ఆరోగ్యశ్రీని తీసుకొచ్చారు. వైయస్సార్ లేని లోటు తెలుగు రాష్ట్రాలకు ఎప్పటికీ తీరనిది" అని ఆయన భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు ఎస్. ఎస్. సాజిద్ మాట్లాడుతూ వైయస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ, పేదలకు అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వైయస్సార్ బాటలో నడిచి సమాజసేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



భానుపురి/సూర్యాపేట టౌన్

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.దసూర్యాపేట పట్టణంలోని వైట్ హౌస్ లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతుభాస్కర్ ని, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ని మర్యాదాపుర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘం కార్యవర్గ సభ్యులు ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచే వృత్తిదారులకు ప్రాధాన్యత ఇస్తున్నదని ముఖ్యంగా చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరించేలా ప్రజలను చైతన్యపర్చాలని కోరారు. చేనేత కార్మికులు ఉత్పత్తి చేస్తున్న వస్త్రాలు ఎంతోమన్నికగా ఉండడమేగాక రాష్ట్రానికి ఎంతో పేరుప్రఖ్యాతులు తీసుకొస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగుల వాసు, చేనేత సహకార సంఘం అధ్యక్షులు గండూరి రమేష్, ఉపాధ్యక్షులు చిలివేరు నరసింహారావు, ప్రధాన కార్యదర్శి భీమనపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ముషం హరిప్రసాద్, డైరెక్టర్లు ముషం యాదమ్మ, విడం నీరజ, పెద్ది శ్రీనివాస్, యలగందుల లక్ష్మయ్య, యలగందుల సాయి నేత, మాజీ అధ్యక్షులు కడారి బిక్షం, మాజీ కోశాధికారి బాల్నే మల్లయ్య, పట్టణ పద్మశాలి సంఘం నాయకులు యలగందుల సుదర్శన్, దూలం నగేష్ తదితరులు ఉన్నారు.



## అమరవీరుల యాదిలో జిఎంపిఎస్ రాష్ట్ర స్ఫూర్తియాత్రను జయప్రదం చేయండి


భానుపురి / సూర్యాపేట టౌన్



గొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అమరవీరుల యాదిలో రాష్ట్ర స్ఫూర్తి యాత్ర ఈనెల9, 10 తేదీలలో సూర్యాపేట సూర్యాపేట జిల్లాలో జరుగుతుందని ఈ యాత్రను గొర్రెల, మేకల పెంపకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో ఈ నెల 9, 10 తేదీలలో సూర్యాపేట జిల్లాలో జరిగే అమరవీరుల స్ఫూర్తి యాత్ర కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల, మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర జిఎంపిఎస్ కు ఉందన్నారు. సంఘం పోరాట ఫలితంగా 559,1016 వంటి జీవోలు సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ 30 ఏళ్ల ప్రస్థానంలో గొర్రెల కాపరుల హక్కుల కోసం పోరాడిన అమరులైన 8 మంది అమరవీరుల కుటుంబాలను పరామర్శించడం అభినందనీయం అన్నారు. గొర్రెల కాపరులకు 50 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలన్నారు. ప్రమాదం వల్ల చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలన్నారు. ఎండకు ఎండి, వానకు తడిసి పుట్టల్లో, గుట్టల్లో పడుకుంటూ ప్రమాదాలకు గురవుతున్న గొర్రెల కాపరుల బతుకులు ఘోరంగా ఉన్నాయన్నారు. మూగజీవాలకు మందల వద్దని వైద్యం అందించా లన్నారు. పాలకులు ఎందరో మారిన గొర్రెల, మేకల పెంపకం దారుల బ్రతుకులు మాత్రం మారలేదన్నారు. తమ హక్కుల సాధన కోసం గొర్రెల మేకల పెంపకం దారులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మాజీ జిల్లా నాయకులు మట్టిపెల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మాజీ జిల్లా నాయకులు వజ్జా వీరయ్య యాదవ్, జి ఎం పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల రమేష్, యాదవ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు బయ్య మల్లికార్జున యాదవ్, టాస్ఫా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం, జిఎంపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కంచు గట్ల శ్రీనివాస్, రజిక సంఘం జిల్లా నాయకులు కూసు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి సేవా సమితి వనపర్తి మహిళా సంఘం కమిటీ ఎన్నిక

భానుపురి /వనపర్తి







శ్రీ వాసవి సేవాసమితి వనపర్తి మహిళా సంఘం కమిటీ ని ఏర్పాటు చేసినట్లు శ్రీ వాసవి సేవాసమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి తెలిపారు.బుదవారం ఆయన మాట్లాడుతూ శ్రీ వాసవి సేవాసమితి వనపర్తి జిల్లా మహిళా సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా పిన్నం వసంత కార్యవర్గ సభ్యులుగా కల్పన,ఏం.కుసుమ కుమారిని నియమించినట్లు తెలిపారు. వీరంతా త్వరలో శ్రీ వాసవి సేవా సమితి వనపర్తి మహిళా సంఘం కమిటీ పూర్తి ఐన తదుపరి ప్రమాణ స్వీకారానికి చేయను న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియామకమైన మహిళలు మాట్లాడుతూ శ్రీ వాసవి సేవా సమితి ద్వారా చేయు సేవా కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టికి ధన్యవాదాలు తెలిపారు.